18వ వసంతం

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,7 ఏప్రిల్ 2025 8 పేజీలు


## రామనామంతో మార్మోగిన రామాలయాలు



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:**శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని రామాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.వీధి వీధినా వెలసిన రామాలయాలు జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి మండల కేంద్రమైన పాలకోడేరు లోని రామాలయం వద్ద జూలూరి శ్రీ కృష్ణ భగవాన్,అరుణ దంపతులు, శృంగవృక్షంలోని రామాలయం వద్ద కూర్మాల రాజా,జయసుధ దంపతులు, వడ్డీల వీధిలో గల రామాలయం నందు రాజా గిరిధర్..శైలజ దంపతులు కళ్యాణం జరిపించారు.. వేద మంత్రాల నడుమ జై శ్రీరామ్ అని నినదించారు.అనంతరం చలిమిడి, పానకం పంచారు.విసనకర్ర లు పంచారు.పురోహితులకు పంచాంగాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో సోము ప్రసాద్, స్వాతి, రాజ్ కుమార్, విశ్వేశ్వరరావు, కపర్థి, ఛవ్వా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పలు చోట్ల అన్న సమారాధనలు జరిగాయి.

### రాముని జీవితం

# అందరికీ ఆదర్శం

**కేంద్ర ఉక్కు భారీ వర్షం శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**





**భీమవరం,మేజర్‌న్యూస్:**రాముని జీవితం అందరికీ ఆదర్శమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం నియోజవర్గలోని పలు ప్రాంతాల్లో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆదివారం పాల్గొన్నారు. మొదట బిజెపి నర్సాపురం పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పానకం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని జీవనవిధానంగా అవలంబించిన యుగపురుషుడు శ్రీరాముడిని, పితృవాక్య పరిపాలకుడిగా తన సుఖాలను తృణప్రాయంగా వదిలిపెట్టి అరణ్యవాసాన్ని వహించిన మహాపురుషుడు అన్నారు. శ్రీరాముని జీవితం సత్యం, న్యాయం, శీలం, క్షమ వంటి విలువలకు నిలువెత్తు ప్రతిరూపం అన్నారు. అనంతరం నరసయ్య అగ్రహారంలోని శ్రీ సువర్చలా సమేత దాసాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో, ప్రకాశం చౌక్ లోని ఆటో స్టాండ్ వద్ద శ్రీరావి ఆంజనేయస్వామి వారి కళ్యాణ వేడుకలలోనూ, పోలీస్ క్వార్టర్స్‌లోని శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ఆలయం వద్ద నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలోనూ,పాతబస్టాండ్ సెంటర్లో సిటీబస్ మ్యాక్సీ క్యాబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ సీతారాముల కళ్యాణ మహోత్సవంలోనూ రామాయణం సుబ్బన్న గారి తోటలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలోను కేంద్రమంత్రి శ్రీనివాస్‌వర్మ పాల్గొని సీతారాముల వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాచువారిసెంటర్లోని రాధాకృష్ణ ఆలయం వద్ద నిర్వహించిన శ్రీ సీతారామ స్వామి వారి 12వ వార్షిక పంచరాత్ర కళ్యాణ మహోత్సవములో నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తోకలసి కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ పాల్గొన్నారు.కళ్యాణోత్సవాన్ని తిలకించారు .ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కేంద్రమంత్రి వర్మను సత్కరించారు. శ్రీరామనము వేడుకల్లో మంత్రి వెంట

- తరువాయి 2లో..

## శ్రీ రాముడుకి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** కోదండ రాముడుకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్. శ్రీరామనవమి సందర్భంగా ధర్మాజీగూడెం లో పడమట కోదండ రామాలయంలో రాములువారి కళ్యాణ మహోత్సవంలో పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా బలపరచండి

రూ 1.76 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు...





- మిగతా 2 లో..

## వేణుగోపాల స్వామి ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బొలిశెట్టి





**పెంటపాడు,మేజర్‌న్యూస్:** శ్రీరామ నవమి సందర్భంగా కస్పా పెంటపాడు గ్రామంలోని బైరాగి మఠంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద జరిగిన సీతారామచంద్రమూర్తి స్వామి వార్ల కళ్యాణమహోత్సవాన్ని వైభవపెత్తంగా నిర్వహించారు. సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి, విశేష పూజలు నిర్వహించి, తులాభారం వేసిన బొలిశెట్టి శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈస్థలానికి ప్రతిఏటా

- తరువాయి 2లో..

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

– పాల్గొన్న ఎస్పి,జేసి,ఎమ్మెల్యే దంపతులు,ఎమ్మెల్యే చింతమనేని





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శీరామనవమి సందర్భంగా ఏలూరు రిజర్వ్‌పోలీసు లైన్లోవెలసినశ్రీ దాసాంజనేయ స్వామివారి కోవెల సన్నిధిలో శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.పి.ఎస్.కిషోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య దంపతులు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,అదనపు ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు, జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని శ్రీసీతా రాముల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు,పానకంను భక్తులకు పంపిణీ చేశారు.

# ఆలయాలపై రాజకీయ నేతల సవారీ

**- రాజకీయ నేతలకు అలంకారంగా మారిన ఆలయ చైర్మన్ పదవులు**
**- దశాబ్దాలుగా ఇదే వరవడి**
**- రాజకీయ పెత్తనం లేకపోవడంతో ప్రశాంతంగా ముగిసిన గత శివరాత్రి ఉత్సవాలు**
**- ఆలయాల చైర్మన్, సభ్యులుగా ఆధ్యాత్మిక వేత్తలను నియమించాలని డిమాండ్**
**- పవన్ కళ్యాణ్ ప్రక్షాళన చేయాలంటున్న భక్తులు**




**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీపాద వల్లభ, శ్రీ కుక్కుటేశ్వర, కుంతీ మాధవ ఆలయాలపై రాజకీయ నేతల సవారీ పరిపాటిగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు చెందిన నాయకులకు ఆలయ చైర్మన్ మరియు పాలక మండలి సభ్యుల పదవులను కట్టబెట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయాల్లో పాలక మండలి ఏర్పాటు నుండి ఇదే వరవడి కొనసాగుతుంది. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో ఉన్న ప్రముఖ ఆలయాలైన శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానం, దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కుక్కుటేశ్వర స్వామి (పాదగయా క్షేత్రం) దేవస్థానం, సుదీర్ఘ చరిత్ర కలిగిన కుంతీ మాధవుని ఆలయాలలో ఆలయ చైర్మన్లు మరియు పాలక మండలి సభ్యులుగా కూర్చునేందుకు కూటమి పార్టీలలోని నేతలు ఇప్పటి నుంచే తెర వెనక పావులు కదుపుతున్నట్టు తెలుస్తుంది. ఆలయాలలో రాజకీయ నేతల ప్రమేయం, పెత్తనం కారణంగా కీలకమైన ఉత్సవాల సమయంలో సామాన్య భక్తులకు చోటు దక్కకపోవడం, ఆలయ నిత్య వ్యవహారాలలో రాజకీయ నేతలు జోక్యం చేసుకోవడం ఆవేదన కలిగించే అంశం. స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ముందు చూపుతో... గతశివరాత్రి ఉత్సవాలలో ఎటువంటి రాజకీయ పెత్తనం లేకుండా చేయడంతో... ఉత్సవాలు ప్రశాంతంగా జరిగి భక్తుల మన్ననలు పొందాయి. పిఠాపురంలోని ప్రముఖ ఆలయాలపై పవన్ కళ్యాణ్ మరింత దృష్టి సారించి ఆలయ పాలక మండలిలో సభ్యులుగా, చైర్మన్లుగా భక్తి భావం గల వారిని, సామాజిక వేత్తలను, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారిని, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడే వారిని నియమించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తుంది. పిఠాపురంలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఆలయాలలో రాజకీయ నేతల ప్రమేయాలను తగ్గించి ఆధ్యాత్మికత వెల్లువిరసే విధంగా సనాతన ధర్మ పరిరక్షణకు పూనుకున్న పవన్ కళ్యాణ్ ముందడుగు వేయాలని భక్తులు కోరుకుంటున్నారు. ఈ విధమైన వరవడి పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గంలో నుంచే చేపట్టాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతం జరిగిన దానిని విడిచిపెట్టి ఇకనుండి అయినా ఆలయాలలో రాజకీయ నేతల పెత్తనాన్ని ప్రాతినిధ్యాన్ని తగ్గించాలని భక్తులు కోరుకుంటున్నారు.

# వాకర్స సంఘానికి కుర్చీలు వితరణ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** బోటు క్లబ్ వాకర్స సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు స్పందించి విబి వీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంచర్ల రాఘవరావు, సత్యనారాయణలు సుమారు 20వేల రూపాయలు విలువ గల 50 కుర్చీలను అందజేశారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విశ్రాంతి డిఎంఈ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ సమాజ హితం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విబివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని అన్నారు. పరోపకార గుణంతో జీవిస్తేనే జీవితం సార్ధకం అవుతుందని అన్నారు. కంచర్ల రాఘవరావు మాట్లాడుతూ వాకర్స్ సంగం చేస్తున్న సేవలకు స్పందించి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కుర్చీలను అందజేశామని అన్నారు.

అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేస్ కుమార్, కంచర్ల రాఘవరావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు,సూర్యనారాయణ, నాగేశ్వరరావు, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల అన్యోన్య జీవనం సర్వ మానవాళికి ఆదర్శం - డా అడ్డాల



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆశోక్‌నగర్‌లో డా.అడ్డాల సత్యనారాయణ గృహంలో 12వ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా డా.అడ్డాల మాట్లాడుతూ మన దైనందిక జీవనంలో శ్రీ సీతారాములను ఆదర్శంగా తీసుకుని,ఆ మహనీయులు చూపిన బాటలో పయనిస్తే ఎటువంటి ఇబ్బందులు దరి చేరవని అన్నారు. మహోన్నత విలువలతో జీవించి పరిపూర్ణ మానవుడిగా మనకు ఆదర్శప్రాయంగా నిలచి, ఎన్నో సుగుణాలూ, ప్రత్యేకతలూ మూర్తీభవించిన ఆదర్శప్రా యులు శ్రీరామచంద్రమూర్తి అని అన్నారు.

వేద సమానమూ, అతి పవిత్రమైన శ్రీరామనామ మాధుర్యాన్నీ, శ్రీరామరూప వైభవాన్నీ, శ్రీరామపాద మహిమనూ, గురితప్పని ఆయన బాణ పటిమనూ ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. 'రామ' అని ఒక్కసారి ఉచ్చరిస్తేచాలు అది విష్ణు సహస్రనామాలన్నిటినీ పఠించి నంతటి ఫలాన్నిస్తుందని సాక్షాత్తూ పరమశివుడు పార్వతీదేవికి తెలిపారని అన్నారు. 'రా' అనే అక్షరం మనలోని కల్మషాలను బయటకు వెడలజేస్తే, 'మ' అనే అక్షరం మళ్ళీ ఏ కల్మషాలూ మనలో ప్రవేశిం‌పకుండా ఒక అడ్డుగోడలా నిలచి రక్షిస్తుంది, కనుక, అటువంటి రామ నామాన్ని నిత్యమూ భజించాలని కోరారు. ఆ సీతారాముల అన్యోన్య జీవనాన్ని ఆదర్శంగా తీసుకుని సర్వ మానవాళి సుఖ సంతోషాలతో జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానకిరమ, సాహితి, వీరభద్రరావు, అరుణ రేఖ, రుక్మిణి, డా. చైతన్య, కుమార్, దేవి, ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా బలపరచండి

**రూ 1.76 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలకు పనిచేసే ప్రజా కూటమి ప్రభుత్వాన్ని భవిష్యత్తులోనూ ఏకగ్రీవంగా బలపర్చాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం గవరపేట గ్రామంలో రూ 1.76 కోట్లతో పంట కాలువపై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామస్తులందరూ ముఖ్యంగా పెద్ద సంఖ్యలో మహిళలు మంచి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లకు గరగర నృత్యం, పూల వర్షం, బాణా సంచా వంటి వాటితో స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి, మాజీ ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రాముని జీవితంఅందరికీ ఆదర్శం

**మొదటిపేజి తరువాయి**

బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్ రాజు, భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, భీమవరం తూర్పు అధ్యక్షులు అడబాల శివ, పడమర అధ్యక్షులు వబ్బిలిశెట్టి ప్రసాద్,పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**మొదటిపేజి తరువాయి**

దర్శించుకోవడానికి వచ్చేనన్ను, మీరు ఓట్లు వేసి గెలిపించుకుని, ఈఏడాది కుటుంబ సమేతంగాస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం, సీతారాముల కళ్యాణ మహోత్సవం ఇక్కడ ఘనంగా జరగడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖ, సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అందరూ బాగుండాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటరాజా,నరాలశెట్టి సంతోష్, గంధం సతీష్, పంతం శేఖర్, గ్రామ సర్పంచ్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, కాజులూరి మల్లేశ్వరరావు, చేపల రమేష్,కసిరెడ్డి మధులత, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి,కాళ్ళ గోపికృష్ణ, అడ్డగర్ల సూరి, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, మద్దాల మణి కుమార్, బైనపాలెపు ముఖేష్,గట్టిం నాని, సందాక రమణ, యర్రంశెట్టి శ్రీనివాస్, దంగేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్‌న్యూస్ : ఏప్రిల్ నెల 7వ తేదీన సోమవారం భీమ వరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. డివిజన్, మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డివిజన్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని తెలిపారు.

## విశ్వదశమికి శ్రీకరం శ్రీరామనవమి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచల శ్రీరామ పాదుకలకు కాకినాడ స్వయంభూ భోగి గణపతి పీఠంలో సహస్ర నామస్తోత్ర పారాయణతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. చెరకుగడల పందిరి నడుమ కళ్యాణ తలంబ్రాలతో సీతారాముల సనాతన సంప్రదాయ వేడుక లక్ష్మణ ఆంజనేయ స్వామివార్లకు విశ్వావసు నవమి పూజలు కొనసాగించారు. భక్తులకు బెల్లం పానకం, వడపప్పు, చెరుకు గడలు పంపిణీ చేసారు. పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ నవమి అంటే విశ్వదశమికి దారి తీయించే లోక కళ్యాణ వారధిగా నిలిచిన విష్ణు స్వరూప స్వచ్ఛప్రకాశమన్నారు. భారత భూమిపై రామాలయం లేని గ్రామం ఉండదన్నారు. సంస్కృతి వారసత్వ భాగ్యంగా శ్రీరామ నవమి ప్రఖ్యాతి చెందిందన్నారు.

# నూజివీడులో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నూజివీడు పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్, రామాయమ్మారావు పేట వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి బిజెపి జెండా ఆవిష్కరించారు.భారతమాత చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. జై బిజెపి జై జై బిజెపి, వర్ధిల్లాలి మోదీ నాయకత్వం, భారత మాతకు జై అంటూ పార్టీ నాయకులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.పూర్వపు రోజులలో పట్టణ పార్టీగా మాత్రమే పరిగణించే స్థాయి నుంచి నేడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించిందని మల్లెపూడి నాగరాణి పేర్కొన్నారు. దేశ హితం కోరే వాజ్ పేయ్, అద్వానీ లాంటి నాయకత్వ పటిమతో దినదినాభివృద్ధి చెందిన బిజెపి నేడు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అగ్రగామి పార్టీగా నిలిచిందని కొనియాడారు. సర్వ జన సర్వతోముఖాభివృద్ధితో పాటు ప్రధాని మోదీ నిర్దేశించిన వికసిత్ భారత్ లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. అదే విధంగా సంస్థాగతంగా బూత్ స్థాయి నుంచి బిజెపి బలపడేందుకు పార్టీ శ్రేణులు కృషిచేయాలనీ మల్లెపూడి నాగరాణి కోరారు. పార్టీ సీనియర్ నాయకులు బోను అప్పారావు, వై. ఎస్. దొరై లు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, సాదించాల్సిన లక్ష్యాల పై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ఎం. రాజశేఖర్, మాటూరి రవికాంత్, మాటూరి ప్రసాద్, మాగంటి వాసు మాస్టర్, అనమాల నాగేశ్వరరావు, అంబటి మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్, సూర్యప్రకాష్ కుమార్ యువమోర్చ పట్టణ అధ్యక్షుడు భద్రం, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు



**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:** శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం మండలంలో వాడ వాడల ఘనంగా నిర్వహించారు. మండల పరిధి చొప్పరమెట్ల గ్రామంలో గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదండ రామ ఎల వారి కళ్యాణం సందర్భంగా గ్రామంలో సుమారు 2000 మందికి అన్నవితరణ కార్యక్రమం జరిగినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పరమెట్ల గ్రామ సర్పంచ్ కూరాకుల ఊర్మిళ, కమిటీ సభ్యులు పల్లగాని వెంకట కోటేశ్వరరావు, గ్రా చెర్మన్ పత్తిపాటి సురేష్ కుమార్,కొనాకల రాము, సింహాద్రి రంగా రావు,పామర్తి శ్రీనివాసరావు, యదల కొండలు,పొలుకొండ శ్రీనివాసరావు, మీడియా ప్రతినిధులు నంజం రామకృష్ణ, ముసునూరు సతీష్, పల్లగానిరాంబాబు, బండారు రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 29న రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశం

ఏలూరు,మేజర్ న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఈనెల 29వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి కె.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని,కనుక జిల్లా రెడ్ క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన పేట్రన్, వైస్ పేట్రన్ లైఫ్ మెంబెర్స్,లైఫ్ అసోసియేట్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావలని కోరారు.

## నేడు టీడీపీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర గృహ నిర్మాణ, సమా చార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో గల పొన్నం కళ్యాణ మండపంలో ఈనెల 7వ తేదీ సోమవారం సాయంత్రం 3 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ సీనియర్ నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆరేపల్లి మాట్లాడుతూ ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా మండపంలో జరుగు తెలుగుదేశం పార్టీ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

### గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుమల దేవి పేట గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ అనే వ్యక్తి వేగవరం వెళుతూ ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# నడకతో ఆరోగ్యానికి తొలి అడుగు వేద్దాం

**- ఆశ్రం ఆధ్వర్యంలో**
**5కె రన్ ప్రారంభించిన సి.ఇ.ఒ.డా హనుమంతరావు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆశ్రం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 5కె వాక్‌ను ఆశ్రం హాస్పిటల్స్ సి.ఇ.ఒ డా.కె.హనుమంతరావు ప్రారంభించారు. 7వ తేదీ యావత్ ప్రపంచం ఆరోగ్య దినోత్సవముగా నిర్వహించుకోవడం జరుగుతోందని, ఈ సందర్భంగా ఆరోగ్యమే, మహాభాగ్యము అనే అనానుడిని ప్రపంచం అలవాటు చేసుకొంటోందని, అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ యాంత్రిక జీవన విధానము వలన ఎంతగానో ఒత్తిడికి గురి అవుతున్నారని, తద్వారా డయాబెటిస్,రక్తపోటు వంటి జీవన విధాన పరమైన వ్యాధులు,రుగ్మతలు పెరుగుతున్నాయని హనుమంతరావు తెలిపారు. ప్రముఖ యూరాలజిస్ట్, డా.రమేష్ పర్యవేక్షణలో, ఆశ్రం యోగా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చక్కటి ఆరోగ్యాన్ని దూరం చేసుకొంటున్నామని.. వైద్యునిగా సమాజానికి ఆరోగ్యాన్ని అందిచాల్సిన మనం ఈ యాంత్రిక విధానపు చట్రంలో పడి మన ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నామని, అందుకనే విద్యార్థి దశనుండి ఆరోగ్య పరిరక్షణ మన దినచర్యలో భాగమవ్వాలని ఉద్దేశ్యంతో ఆశ్రం వైద్య విద్యార్థులతో ఈ చక్కటి కార్యక్రమం చేపట్టామని తెలియజేసారు. ఆశ్రం మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఒక కొత్త నినాదంతో ప్రజలకు ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రం మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజి., పారామెడికల్ కాలేజి విద్యార్థులు,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లో ప్రభుత్వ విప్ నాయకర్ పూజలు



**నరసాపురం, మేజర్ న్యూస్:** శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలో మొగల్తూరు, నరసాపురం, నర్సాపురం రూరల్ ప్రాంతాల్లో ఉన్న సీతారాముల దేవాలయాలు, పుంతల ముసలమ్మ తదితర దేవాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయాల అర్చకులు సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికి శా లువాలతో సత్కరించారు. నాయకర్ వెంట పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడి పందాల శిబిరంపై పోలీసుల దాడులు : 9 మంది అరెస్టు



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర ,సీఐ కృష్ణబాబు ఆదేశాలతో తడికలపూడి ఎస్సై చెన్నారావు నాయకత్వంలో పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. కామవరపు కోట మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్న సమాచారాన్ని ఆధారంగా తీసుకొని,పోలీసులు ఘటనా స్థలాలను ముట్టడి చేసి మొత్తం 9 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 8 కోళ్లు,రూ.18,250 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ చెన్నరావు మాట్లాడుతూ సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కోడిపందాలు వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి పోలీసులకు వెంటనే సమాచారం అందించగలరని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని ఎస్సై తెలిపారు.

## ఆత్మహత్యకు పాల్పడదామని వెళ్లిన తల్లి,పిల్లలను రక్షించిన పోలీసులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భర్త వేధింపులు భరించలేక భార్య తన పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడదామని వెళ్లిన తరుణంలో స్థానికులు పోలీసులకు ఇచ్చిన సమాచారంతో క్షణాల్లో అక్కడికి వెళ్లి ఆమెను ఆమె ఇద్దరు పిల్లలను రెండో పట్టణ పోలీసులు కాపాడిన ఘటన శనివారం సాయంత్రం ఏలూరు నగరంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు నగరంలోని వాసా వారి వీధికి చెందిన ఆలమూరి చంద్ర కిరణ్ దివ్యలు భార్యాభర్తలు వీరికి కుమార్తె,కుమారుడు గలరు కుమారుడు 6వ తరగతి చదువుతూ ఉండగా కుమార్తె 4వ తరగతి చదువుతుంది.

చంద్రశేఖర్ సెల్ ఫోన్ దుకాణాన్ని నిర్వహిస్తూ ఉంటాడు ఈ క్రమంలో గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య చిన్నపాటి విభేదాలు తలెత్తాయి విభేదాలు కాస్త పెద్దవి కావడంతో దివ్య జీవితంపై విరక్తి చెందింది. శనివారం సాయంత్రం ఆమె తన ఇద్దరు పిల్లలను తీసుకొని ఆత్మహత్యకు పాల్పడడానికి బయలుదేరి రైల్వే స్టేషన్ కి వెళ్ళింది గమనించిన స్థానికులు వెంటనే 112 కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు క్షణాల్లో ఘటనా స్థలానికి వెళ్లి దివ్య ను ఆమె ఇద్దరు పిల్లలను రక్షించారు అనంతరం పోలీస్ స్టేషన్కు తరలించి భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. సమాచారం అందుకున్న క్షణాల్లోనే ముగ్గురు ప్రాణాలను కాపాడిన రెండో పట్టణ పోలీసులకు ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ఇలా ఆత్మహత్యకు పాల్పడదామని బయలుదేరిన వ్యక్తులను ఇప్పటికి రెండో పట్టణ పోలీసులు మూడోమారు కాపాడారు.

## ప్రజలకు,దాసు సంక్షేమ సంఘానికి నవమి శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలంతా, దాసు సంక్షేమ సంఘం ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటున్నట్లు జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్థానిక దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామం పురవీధులలో జై శ్రీరామ్ అంటూ హైందవలు బైక్ ర్యాలీ చేస్తూ స్థానికంగా ఉన్న జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ నివాసానికి వెళ్లి వారికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వైద్యశాలకు పాఠశాలకు దేవాలయాలకు ప్రభుత్వ కార్యాలయాలకు భూములను దానంగా ఇచ్చిన రవికుమార్ కుటుంబ సభ్యులు దాసు సంక్షేమ సంఘానికి ఉపయోగపడే హామీ ఇచ్చిన గడ్డమణుగు రవికుమార్ ఆరోగ్యాలతో సుఖశాంతులతో విరాజిల్లాలని సంక్షేమ సంఘం దీవించారు. గ్రామంలో దాతగా ఎన్నో సేవలు చేసిన రవికుమార్ మాట్లాడుతూ గ్రామమంతా తన సొంత కుటుంబమే అని అన్నారు అన్ని వర్గాల వారు కలిసి ఆనందంగా జీవించాలని తన కోరికని పేర్కొన్నారు. సంఘం నాయకులు పాముల వరప్రసాద్, నేలటూరి సత్యం మాస్టర్ మాట్లాడుతూ సత్యం, ధర్మం, నిబద్ధతలో మార్గదర్శకుడైన శ్రీరామచంద్ర ప్రభు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని కొనియాడారు. శ్రీరామ అనే మధురమైన పదం ప్రపంచంలో మరేదీ లేదన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన శ్రీరామనవమిని ప్రతి హిందువు ఘనంగా జరుపుకుని గర్వంగా జీవించాలి అన్నారు. అంతకు ముందు తాటాఆకుల గూడెం, జీలుగుమిల్లి శ్రీ కోదండ రామాలయంలో నవమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గెడ్డం వీరబాబు, భూషి మధుబాబు, చెటగోపం నరసింహారావు, దాస్యం నవీన్, బట్టు గోపి, కోరం చెన్నకేశవులు, విద్యాసాగర్ వీర్నాల తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్రులో చినమిల్లికి సత్కారం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్రు గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావును ఘనంగా సత్కరించారు. అతి పురాతన దేవాలయం 1865లో నిర్మించిన శ్రీ సీతారామ దేవస్థానంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఆయనఆల య వ్యవస్థాపక వారసులులో ఒకరు కావడంతో ఈ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు చిన మిల్లి వీరబాబు.సూరిబాబు.రావి బ్రహ్మాజీ.పోలిశెట్టి మధుసూదనరావు,అందే కవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో చందనం సమర్పించిన మేయర్ దంపతులు





**ఏలూరు, మేజర్న్యూస్ :** శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఇంటి వద్ద నుండి చందనం తీసుకువెళ్లి తంగెళ్ళమూడిలో ఉన్న సాయిబాబా వారి ఆలయంలో సమర్పించారు. నగరపాలక సంస్థ మేయర్ నూర్జహాన్ పెదబాబు ఇంటి వద్ద నుండి ప్రతి సంవత్సరం శ్రీ సీతారామ కళ్యాణ%శీ% రోజు గురువు శ్రీ వాస ప్రసాదరావు ఆధ్వర్యంలో గుంటూరు నుండి వచ్చిన ఫకీర్లు సమక్షంలో మేయర్ నూర్జహాన్ పెదబాబు ఇంటి వద్ద బాబా వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి చందనం తీసుకొని ఊరేగింపుగా బయలుదేరి స్థానిక తంగెళ్ళమూడి గవరపేట బూడిద అప్పన్నగారి వీధి వీధిలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా వారి ఆలయముకు తీసుకువెళ్లి అక్కడ ఉన్న శ్రీ బాబా వారికి చందనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం శ్రీ సీతారామ కళ్యాణం రోజు వారి ఇంటి నుండి చందనం తీసుకొని బయలుదేరి తంగెళ్ళమూడిలో ఉన్న బాబా వారి ఆలయానికి తీసుకువెళ్లి అక్కడ ఉన్న బాబా వారికి చందనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆ బాబా వారి ఆశీస్సులు.మేయర్ కుటుంబంపై నగర ప్రజలందరిపై ఉండాలని బాబా వారిని వేడుకున్నామన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుక



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**మండలంలోని వాడవాడలా రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాలలో శ్రీ సీతారామచంద్రమూర్తిలకు కళ్యాణం జరిపించిన వేద పండితులు భక్తులకు ప్రసాదాన్ని పానకాన్ని అందించారు. వంకావారిగుడెం గిరిజన గూడెం లోని రామాలయం నందు గ్రామ సర్పంచ్ శ్రీమతి కుంజా పార్వతి, చినరాముడు దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని పీటల మీద కూర్చుని కళ్యాణ తంతును నిర్వహించారు. పండితులు వేదుల జనార్ధన రావు వేదమంత్రాల నడుమశ్రీ సీతారామచంద్రమూర్తిల కళ్యాణం జరిపించారు. గ్రామస్తులంతా కళ్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నరసాపురం,మేజర్న్యూస్ :**భారతీయ జనతా పార్టీ 45వ అవిర్భావ దినోత్సవ వేడుక పట్టణంలోని మెయిన్ సెంటర్లో పార్టీ జండా స్తూపం వద్ద పట్టణ అధ్యక్షులు రావూరి ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బిజెపి సీనియర్ నాయకులు మునుకోటి వెంకటేశ్వర రావు ముఖ్య అతిధి గా వెచ్చేసి పార్టీ జండాను ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాస రావు, స్టేట్ కౌసిల్ మెంబెర్ నంద్యాల సోమేశ్వ రావు, రాష్ట్ర బిసి నాయకులు వన మాల శ్రీనివాస్, సంగాని వెంకటేశ్వర రావు,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్య వతి, కోలా కనక రాజు, ఉపాధ్యక్షులు చింద్రిపు ఉదయభాస్కర్, పూసల బుజ్జి,సంఘాని పాండు రంగా,యమ్. రాము, కే.త్రినాధ్,డా ఇలపకుర్తి ప్రకాష్, నూలి మురళి, ఉపాధ్యక్షు రాలు వనమాల ప్రగతి, గన్నాబత్తుల శ్రీనివాస్, కటకంశెట్టి గోవర్ధన్, కార్యదర్శి జోస్యుల విశ్వ ప్రతాప్, సోమిశెట్టి సత్య భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**కైకలూరు,మేజర్న్యూస్ :** స్థానిక కైకలూరు ట్రావెల్స్ బంగ్లా నందు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు బోడావుల జగదీష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీపీ అడవి వెంకట కృష్ణమోహన్ పార్టీ జెండా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా గ్రామ, మండల, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకులు పార్టీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని కేక్కట్చేసి శుభా కాంక్షలు తెలియజేస్తూ మీఠాయిలు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశ ప్రగతి కోసమే ప్రజల సంక్షేమం కోసమే అహర్నిశలు పనిచేస్తున్న దేశ అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి భారతను అభివృద్ధి వైపు నడిపించటంలో మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు





**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం తూర్పు యడవల్లి నందు మార్చ్ నెల 30వ తేదీ నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకు నవరాత్రి వసంతోత్సవాలు శ్రీరామనవమి ఉత్సవములు వైభవముగా నిర్వహించుచున్నారు. ఇందులో భాగంగా ఆదివారం 10.30నిలకు సీతారామ కళ్యాణం,7వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఎన్వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. అలాగే ఈవో దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ తంతును వీక్షించారు.

అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని చలివిడి, వడపప్పు పానకము ప్రసాదాలను సేకరించి సాయంత్రం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.

# రెండు సీట్లతో ప్రారంభమై మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి





### అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదే : గారపాటి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ ను నిలిపిన ఘనత నరేంద్ర మోడీ కే దక్కుతుంది అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో చౌటపల్లి విక్రమ్ కిషోర్ అధ్యక్షతన బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిజెపి నాయకులు, కార్యకర్తలు కు గారపాటి చౌదరి చేతుల మీదుగా స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ 1984లో రెండు సీట్లు మాత్రమే సాధించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కృషి వల్ల నరేంద్ర మోడీ నాయకత్వంలో వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారం చేపట్టిందని, ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గాది రాంబాబు, దెందులూరు కన్వీనర్ గుమ్మడి చైతన్య, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ అద్భుత పాలన



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు మండల అధ్యక్షులు చిలక వీరస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు వారి ఇళ్ల పై పార్టీ జెండాలు కట్టుకోవడం,అలాగే ప్రతి శక్తి కేంద్రీ ఇంచార్జ్ పరిధిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రమైన ద్వారక తిరుమలలో శివాలయం కొండపైకి వెళ్ళు ఆర్చి గేటు వద్ద జెండా దిమ్మను ఏర్పాటు చేసిపార్టీ జెండాను ఎగరవేసిమిఠాయిలు ఒకరికి ఒకరు తినిపించుకున న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ఈరోజు దేశంలో అతిపెద్ద పార్టీగా ఎదిగిందని దేశంలో వివాదాస్పద సమస్యలను పరిష్కరిస్తూ నరేంద్ర మోడీ అద్భుత పాలన అందిస్తున్నారని వీరస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ వికసిత్ భారత్ సాకారానికి కృషి చేయాలి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్



**దెందులూరు, మేజర్‌న్యూస్ :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం దెందులూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. దెందులూరు,కొవ్వలి గ్రామాల్లో నిర్వహించారు. కొవ్వలిలో గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేతుల మీదుగా, దెందులూరులో మండల అధ్యక్షురాలు చీకటి ప్రసన్న చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వికాసిత్ భారత్ 2047 సాకారం అయ్యేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. కేంద్రంలోని రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారికి అంతే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య, మాజీ మండల అధ్యక్షులు మండూరిబుజ్జి గోపాల్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్:** మండలంలోబిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్కినవారి గూడెం, అప్పలరాజు గూడెంలోనూ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాసభలో మండల అధ్యక్షులు దామ్మిశెట్టి సాయి విశ్వనాథ్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అన్ని రంగాల్లో ముందంజ ఉండటానికి కారణం బిజెపి పార్టీని అన్నారు .ప్రధాని మోడీ చేస్తున్న కృషి అమోఘం అన్నారు. 1980లో స్థాపించినా పార్టీలో 15 ఏళ్లుగా మోడీ ప్రధానమంత్రిగా ఉండటం అనేది గర్వకారణం అన్నారు. ఇతర దేశాల్లో కూడా భారతదేశం గురించి గర్వంగా చెప్పుకునే స్థాయి ఈరోజు మన దేశానికి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో దామి శెట్టి కేశవరావు, మాలింపాటి హరిచంద్ర ప్రసాద్, మక్కిన శ్యాంసుందర్రావు, సాదు ప్రసాద్,పాటూరి సత్యనారాయణ, సిరిమళ్ళ సత్యనారాయణ, బొప్పన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది మైల బత్తుల శ్రీధర్ మృతి

### నివాళులర్పించిన ప్రముఖులు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రముఖ న్యాయవాది, మైలా బత్తుల శ్రీధర్ (58) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారంమధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దళిత నాయకులు ఇంజేటి జాన్‌కెనడి, కాకిలేటి ఆనంద్ కుమార్,(మధు)అడిదెల శరత్, వర్ధనపు ఏసురత్నం,గమిడి మధుబాబు, మైలా బత్తుల పింకు,పాస్టర్ ఈద జాషువా, న్యాయ వాదులు గోడి సత్యనారాయణ,చెన్నూరి వెంకటేశ్వరరావు,దేవ రంజిత్ తదితరులు సరిపల్లిలోని శ్రీధర్ నివాసం వద్దకు వెళ్లి ఆయన మృతదేహంపై పుష్పగుచ్చా లు వేసి నివాళులర్పించారు.

# అక్రమ కేసులు పెట్టడం సరికాదు

### డి.ఎస్.పికి జర్నలిస్టు నాయకుల వినతి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రచ్చ మీడియాపై తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన కేసుపై పూర్తి విచారణ జరిపి కేసును తీసివేయాలని కోరుతూఏరియా ప్రెస్‌క్లబ్, జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ నాయకులు డిఎస్పి విశ్వనాథ్‌కు వినతిపత్రం అందించారు. ఒక బాలికపై అత్యాచారయత్నం కేసు కు సంబంధించి వార్తా కథనాన్ని రచ్చ మీడియాలో ప్రసారం చేసినందుకుగాను పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసారని, ఈ వార్త కథనంలో ఎటువంటి బాలికకు సంబంధించిన వివరాలుగానీ, బంధువుల,తల్లిదండ్రుల వివరాలు గానీ ప్రసారం చేయనప్పటికీ ఉద్దేశ పూర్వకంగా రచ్చ మీడియా నిర్వాహకులపై కేసు నమోదు చేశారని డిఎస్పీ విశ్వనాథ్ కు జర్నలిస్ట్ సంఘాల నేతలు వివరించారు. జర్నలిస్టు నేతల వివరణ విన్న తర్వాత కేసు విషయంపై మరోసారి విచారణ జరిపి న్యాయం చేస్తానని డిఎస్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగసురేష్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు జిల్లా నాయకులు లక్ష్మయ్య, గారపాటి ప్రసాద్, చిక్కాల రామకృష్ణ ఆరేటి సతీష్, బూర్గులబానుశ్రీనివాస్,ఐతం ప్రసాద్, పాలడుగుల సతీష్, గోపి, గంటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాల్లో మేయర్ నూర్జహాన్, పెదబాబు దంపతుల ప్రత్యేక పూజలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు నగరంలో సుడిగాలి పర్యటన చేసి పలు దేవాలయాలను సందర్శించి సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని తిలకించారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల సందర్భంగా నగరంలో పలు దేవాలయల పాలకవర్గం సభ్యులు ఆహ్వానం మేరకు మేయర్ శ్రీమతి షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. ఆలయ పాలకవర్గం వారు మేయర్ నూర్జహాన్ పెదబాబును ఆలయ మర్యాదలతో ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి చెంత ఉంచిన శేష వస్త్రాలనుకప్పి మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులను సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తొలుత వన్ టౌన్ ప్రాంతంలోని పడమర వీధి పెద్దమ్మ వారి గుడిలో ఉన్న శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని,తూర్పు వీధి శివయ్యగుడి రోడ్డులోఉన్న శ్రీరామ మందిరాన్ని,ఫిష్ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన శ్రీసీతారామ కళ్యాణ మండపాన్ని కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో ఉన్న శ్రీసీతారామ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం టూ టౌన్ ప్రాంతంలోని అమీనా పేటలో ఉన్న శ్రీ రామాలయం అనంతరం స్థానిక సుబ్బమ్మ దేవి స్కూల్ వద్ద ఉన్న రామా మందిరాన్ని, 40వ డివిజన్ ఫ్రెండ్స్ యూనిటీ సెంటర్లో ఉన్న శ్రీరామ మందిరాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి దేవాలయం సందర్శించి స్వామివారి కల్యాణాన్ని తిలకించడం మనసుకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. సీతారామ కళ్యాణం సందర్భంగా ఈరోజు ఆదివారం అయినప్పటికీ శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక డ్యూటీలు వేసి అన్ని దేవాలయాలు వద్ద శానిటేషన్ పనులు చేయించి పరిశుభ్రత వాతావరణం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,పాము శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు ఎదురైనా ధర్మాన్ని వీడని శ్రీరాముడు ఆదర్శప్రాయుడు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పలు దేవాలయాల్లో జరిగిన శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవానికి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు. శ్రీరాముడు ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మాన్ని వీడలేదని శ్రీరాముని మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని పేర్కొన్నారు. ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఏలూరులోని పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాండురంగ థియేటర్ వద్ద ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో, మారుతి నగర్ కాలనీలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో ,వెంకటాపురం పంచాయతీ శ్రీ రామా నగర్ కాలనీలో ఉన్న సువర్చలా సహిత శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో, మాదేపల్లి రోడ్డులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో, 40వ డివిజన్ కొత్తపేటలో ఉన్న శ్రీ రామ మందిరంలో 35వ డివిజన్ గానుగుల పేటలో ఉన్న రామాలయం, మరియు షిర్డీ సాయిబాబా మందిరంలో న్యూ ఫిష్ మార్కెట్ లో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయం లో తూర్పు వీధిలోని ఓం నమః శివాయ శ్రీ రామ మందిరం లో సాయి నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో గణేష్ కాలనీ లోని దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో శివ నగర్‌లోని రామ భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రెడ్డి అప్పలనాయుడు హాజరై కళ్యాణం వీక్షించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరామచంద్రుడు. శ్రీరామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ఏనాడు కూడా ధర్మాన్ని వీడలేదు. అబద్ధం ఆడలేదని, ప్రజా రంజక పాలకుడు ఆ శ్రీరామచంద్రుడి జీవితం తరతరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, నాయకులు కృష్ణ నాయుడు, ఇద్దుం చిరంజీవి,భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులంలో శ్రీరామనవమి వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి వేడుకలను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం,వట్లూరులో నిర్వహిచారు. విద్యార్థులకు రామాయణం ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ దాసరి మేరీఝాన్సీరాణి విద్యార్థులకు ప్రసాదం, పానకం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నూజివీడులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల,డివిజనల్ మున్సిపల్,జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొంటారు. జిల్లా రెవెన్యూ అధికారి వారు,జిల్లా స్థాయి అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను యధావిధిగా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో స్వీకరించడం జరుగుతుందన్నారు.'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్, మున్సిపల్, జిల్లా స్థాయిలో నిర్వహిస్తారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు, మున్సి పల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు.

## వైభవంగా శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేట లో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.బి డి కాలనీ చెరువుగట్టుపై నూతనంగా వెలసిన శ్రీరాముని ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాలు. ఆదివారం పేట శ్రీ సాయి ప్రేమ మందిరంలో హనుమాన్ చాలిస్ నిర్వహించి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పానకం, వడపప్పు ప్రసాదాలను వితరణ చేశారు.43వ డివిజన్ దాసరి ఎర్రయ్య గారి వీధిలో మహిళా భక్తులచే వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వాసవిలో కన్నుల పండుగగా జరిగిన సీతారాముల కళ్యాణం





**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. కొంపెల్ల ప్రభాకర్ శర్మ నేతృత్వంలో కొండూరి శ్రీరామచంద్రమూర్తి శ్రీ లక్ష్మీ దంపతులు పీటల మీద కూర్చుని స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

హిందూ సద్నాతన ధర్మం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణం జరిగింది. తాడేపల్లి గూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కొర్లేపర రాము, కార్యదర్శి నున్న సుందర్రావు, కోశాధికారి బోగవిల్లి రమేష్, ఆలయ కార్యదర్శులు చిన్న, సత్యనారాయణ వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్, పవన్ ల పర్యవేక్షణలో ప్రత్యేక ఆర్పాట్లు చేయడం జరిగింది. సుమారు 300 మంది భక్తులు ఈ పూజాక్రతుల్లో పాల్గొనగా చలంచర్ల హరి, మురళి సోదరులు వచ్చిన భక్తులకు పానకాల ఏర్పాటు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భద్రాద్రి రామాలయంలో విక్రయించే ప్రసాదాలను భక్తులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు పేరూరు కాశయ్య, గ్రంధి సత్యనారాయణ, మండవల్లి చెన్నా నాగేంద్రావు, పెనుగొండ శ్రీనివాసరావు, తట్టపర్తి మల్లికార్జునరావు, జయబాబు ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్లు, వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆర్యవైశ్య మహిళా సంఘం, కారుమూరు సునీత, సత్య, అచ్యుతలక్ష్మి, నాగలక్ష్మి, ఎగ్గిన నాగబాబు ఈతకోట తాతాజీ పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పూళ్ల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**భీమడోలు, మేజర్ న్యూస్:** భీమడోలు మండలంలోని పూళ్ళ 33/11 కె.వి. సామర్ధ్యపు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 7వ తేదీన మర మత్తు పనులు చేపట్టనున్నట్లు ఏలూరు ఆపరేషన్ డివిజన్ ఇ.ఇ. కె. ఎం. అంబేద్కర్ తెలిపారు. దీనిలో భాగంగా విద్యుత్తు లైన్ల మరమ్మతులతో పాటు , అవసరమైన చోట నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు , విద్యుత్తు లైన్ల కింద సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలు తొలగింపు వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. దీని కారణంగా 11కె.వి. పూళ్ళ,ఎం.ఎం.పురం కురెళ్ళగూడెం, దుద్దేపూడి, పారిశ్రామిక ఫీడర్లకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ






**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారి ఆదేశముల మేరకు ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీని ఆదివారం ఉదయం 7 గంటలకు అల్లూరి సీతారా మరాజు స్టేడియం నుండి ప్రారంభించి పాత బస్టాండ్ మీదుగా తిరిగి అల్లూరి సీతారామరాజు స్టేడియం వరకు రావడం జరిగింది. ర్యాలీలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ ఆథారిటి ఆఫ్ ఇండియా డైరెక్టర్ వినాయక ప్రసాద్,సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ యం.రమేష్ బాబు,జిల్లా కోచ్చులు,జిల్లా క్రీడాకారులు, ఎస్ఎఐ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్మింగ్ లో మన జిల్లాకి నేషనల్ మెడల్ సాధించిన బలగా స్వామి నాయుడు జెండా ఊపి ప్రారంభించారని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి

**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడి మండలంలో ప్రగడవరంలో కోడిపందాలు స్థావరంపై ఎస్సై కుటుంబరావు దాడి చేశారు. 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6 ద్విచక్ర వాహనాలు, రూ.2,350 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# పాతఐడి కార్డుతో బస్ పాస్‌లు జారీ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ మొట్టమొదటి సంవత్సరం పూర్తి అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల నుండి వెంటనే ప్రారంభమవుతున్న తరగతులను దృష్టిలో పెట్టుకుని పాత ఐడీ కార్డు పై రాయితీ బస్సు పాసుని అందిస్తున్నామని ఈ అవకాశాన్ని కేవలం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తయిన విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఏలూరు జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి శ్రీ ఎన్విఆర్ వరప్రసాద్ తెలియజేశారు

# కళారత్న, ఉగాది పురస్కార గ్రహీతలకు సత్కారం

ఏలూరు,మేజర్‌న్యూస్ : హిందూ యువజన సంఘం(వై.ఎం.హెచ్.ఎ.)ఆధ్వర్యంలో 121 సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా వై.ఎం.హెచ్.ఎ. హాలులో ఆదివారం సాయంత్రం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి నటరాజ స్వామివార్ల పూజలతో ప్రారంభించి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలూరుకు చెందిన కళాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే 'కళారత్న (హంస) అవార్డు', 'ఉగాది పురస్కారాలు' పొందిన సందర్భంగా సత్కార కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) విచ్చేసి కళారత్న' కుమారి ఏ.పార్వతి రామచంద్రన్, కూచిపూడి నృత్య గురువు, ఉగాది పురస్కార గ్రహీత' దువ్వి రామారావు,రంగస్థల నటులు,ఉగాది పురస్కార గ్రహీత" శ్రీ జంధ్యాల వెంకట శాస్త్రి, సాహితీవేత్తలను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏలూరుకు చెందిన కళాకారులను కళారత్న, ఉగాది పురస్కారాలతో సత్కరించడం ఎంతో గౌరవ సూచికమని,వారిని ఏలూరు ప్రజల పక్షాన శ్రీరామనవమి పండగ పర్వదినాన వైఎంహెచ్ఏ సంస్థ వారిని సత్కరించడం గొప్ప పరిణామం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సంస్థ తరపున సభ్యులు బడేటి చంటిని సత్కరించారు. మరో అతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ మాట్లాడుతూ సాంస్కృతిక కళా చరిత్రలో వైఎంహెచ్ఏ విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా పరిమి సావిత్రి బృందం చే శ్రీరామ గానామృతం శ్రోతలను అలరించింది. కుమారి ఏ పార్వతీ రామచంద్రన్



శిష్య బృందం చే తదుపరి ప్రదర్శించిన హనుమాన్ చాలీసా కూచిపూడి నృత్య రూపకం అధ్యంతం కళాప్రియల్ని అలరించింది. అనంతరం విచ్చేసిన వారికి స్వామి వారి ప్రసాదాలను. అన్నప్రసాదాన్ని కమిటీ వారి ఏర్పాటు చేశారు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు.

ఈ కార్యక్రమాలలో వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ యర్రా సోమలింగేశ్వర రావు ప్రధాన కార్యదర్శి కెవి సత్యనారా యణ, ఉపాధ్యక్షులు కేకే గుప్తా ఇరదల ముద్దుకృష్ణ,పద్మావతి దంపతులు,గౌరవ అధ్యక్షులు అంబికా రాజా,కోశాధికారి కానాల బాల వెంకట రమేష్ కానాల భానులత సహాయ కార్యదర్శులు వేమా కోటేశ్వరరావు సిహెచ్ సాయి తేజ, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం పట్టణ భారత జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ అధ్యక్షుడు తాటికొండ సుధాకర్ ఆధ్వర్యంలో 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు స్థానిక ఉప్పల మెట్లలో గంట అనురాధ ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ అధ్యక్షులు సుధాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు సిద్ధాంత కర్తలైన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దిన దయాల్ ఉపాధ్యాయి, అటల్ బీహార్ వాజ్ పేయి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభలో పట్టణ అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్జున మురళి, మల్లారి సీతారామారావు (ఎమ్మెస్సార్), కొప్పాక శ్రీనివాసరావు,వేమూరి శ్రీనివాస్,సునీల్ దత్త స్వామి, సొలస రవి,కోపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని



పెదవేగి,మేజర్ న్యూస్ : దెందులూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. దుగ్గిరాల గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని పానకం తయారీ కోసం బెల్లం స్వయంగా మథనం చేసి పానకం తయారీలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలలో స్థానిక కూటమీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని పాల్గొని భక్తులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కమ్యూనిస్టు ఉద్యమాలకు వంద సంవత్సరాల చరిత్ర

- ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు
- ఏలూరులో సిపిఐ,ఏఐటీయూసీలో 50 మంది చేరిక




ఏలూరు,మేజర్ న్యూస్ : భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాలకు శతాబ్దం చరిత్ర ఉందని, ఎటువంటి ఆధారం లేని రోజుల్లోనే ప్రజలకు భరోసా ఇచ్చి ముందుకు నడిపించింది కమ్యూనిస్టులేనని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు చెప్పారు. విభజించి పాలించే సిద్ధాంతం తమకు లేదని స్పష్టం చేశారు. ఆదివారం ఏలూరులోని సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో జరిగిన ప్రత్యేక సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షత వహించారు. ఏలూరు నగరంలో ప్రజా సంఘాల నాయకులు పి.కిషోర్, బి.జగన్నాధ రావు, టి.రాజు, సిద్ధార్థ, రామచంద్ర రావు, జయలక్ష్మి, భవ్య, వెంకటరమణల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు భావజాలం కలిగిన 50 మంది సిపిఐ ప్రజా సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య వారందరినీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ 1925వ సంవత్సరంలో కమ్యూనిస్టు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ముందుకు తీసుకువెళు తుందని విమర్శించారు. అందువల్ల ప్రజలను కలుపుకొని వామపక్షాలు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా కమ్యూనిస్టు పార్టీలు కూడా క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాత, కొత్త కలయికలతో ఐక్యంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు, ఏఐటియుసినాయకులు కృష్ణమాచార్యులు, పుప్పాల కన్నబాబు, ఏ.అప్పలరాజు,నిమ్మగడ్డ నరసింహ,నాగం అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బడేటి మీనా,రంగా



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక కొత్తపేట నూకాలమ్మ 45వ జాతర మహోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి సతీమణి బడేటి మీనా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ధావాల రంగా సభ్యుల తో కలిసి ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్,దావాల రంగా,జంప సూర్యనారాయణ,సగిరెడ్డి చిరంజీవి,త్రిపర్ణ రాజ,ఉల్లింగల సురేష్, నక్క నాగేశ్వరరావు, కోలా సురేష్, కరణం రాజు,సిరిపొరపు కోట, వెల్లంకి రాజు,సర్వేశ్వరరావు, విక్కీ, నవీన్,భక్తులు పాల్గొన్నారు.

## నేడు నూజివీడులో ఎస్పి చే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నూజివీడు సబ్ డివిజన్‌లో నిర్వహిస్తారు. ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు 7వ తేదీ సోమవారం నూజివీడు సబ్ డివిజన్లో ప్రత్యేకంగా 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు నేరుగా జిల్లా ఎస్పీకి అందజేయ వచ్చన్నారు. ప్రజా సేవలో భాగంగా ప్రజలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఈ సమావేశానికి హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతారు. కనుక ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఫిర్యాదులను తెలియ చేయగలరని ప్రజలను ఎస్పి కోరారు.

## సిపిఎం నుండి పి.కిషోర్,బి.జగన్నాథ్ రావు హిష్కరణ

ఏలూరు,మేజర్‌న్యూస్ : అవినీతి, పార్టీ విచ్ఛిన్న కార్య కలాపాల కు పాల్పడినందున పల్లెం కిషోర్, బి.జగన్నాధరావు ను సిపిఐ (ఎం) పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరించినట్లుగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ పద్ధతులకు,ప్రమాణాలకు భిన్నంగా వ్యవహరించడమే కాకుండా అవినీతికి పాల్పదినట్లుగా రుజువు కావడంతో జిల్లా కమిటీ 4 నెలల క్రితమే చర్య తీసుకున్నది. వారిరువురు తమ పొరపాట్లు సరిదిద్దుకోకపోగా ఇటీవల పార్టీ విచ్ఛిన్నకర కార్యక్రమాలకు పాల్పడుతున్నందున కిషోర్, జగన్నాధరావును బహిష్కరించామని రవి తెలిపారు.

## ఏప్రిల్ నెల 30 లోపు పన్ను చెల్లించేవారికి 5% రిబేటు - కమీషనర్

కాకినాడ,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము 2025-2026 సంవత్సరమునకు సంబంధించినటువంటి ఆస్తి పన్నులను ఏప్రిల్ నెల 30వ తారీఖు లోపు ఒకేసారి చెల్లించేవారు ఆస్తి పన్నుపై 5% శాతం రిబేట్ పొందవచ్చునని కాకినాడ నగరపా లక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ నెల ఆఖరిలోపు చెల్లించేవారికి మాత్రమే ఈ రిబేటు అందనుందన్నారు. ప్రజలకు డిమాండ్ నోటీసులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఇంటి పన్ను నంబరు లేదా డోర్ నెంబర్‌తో పన్ను చెల్లింపు కేంద్రానికి వచ్చినా గాని పన్ను చెల్లింపు చేయవచ్చునన్నారు. కావున నగర ప్రజలు 5% శాతం పన్ను తగ్గింపును ఉపయోగించుకోవలసినదిగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కోరారు..

# రామాలయాల వద్ద ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణలు

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురం పంచాయతీ పరిధిలో రామాలయాల వద్ద ఆదివారం అంగరంగ వైభవంగా కళ్యాణం తో పాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.చిన్న రామాలయం వద్ద కాకి సురేష్,దేవి దంపతుల పీటలపై కూర్చొనిసీతారామ కళ్యాణోత్స వాన్ని వైభవంగా జరిపించారు.స్వామి వారి కళ్యాణోత్సవానికి కావలసిన పట్టు వస్త్రాలు, మంగళ సూత్రాలు, మెట్టెలు, పిల్లేళ్ళు,తలంబ్రాలు టిడిపి నాయకుడు మండం ఆదిత్య కుమార్ దంపతులు ఆలయకమిటికి అందచేశారు. బండిరేవు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద టినరసాపురం నీటి సంఘం అధ్యక్షులు కొనకళ్ళ మోహన్,రాజ్యలక్ష్మి, చిన గుర్వాయ గూడెం రామాలంవద్ద నందికొండ సాయిరాం,అఖిల దంపతులు,పాత పంచాయితీ కార్యాలయం వద్ద రామాలయంలో వుజిరి నాగేశ్వరరావు, నాగమణి దంపతులు పీటలపై కూర్చొనిస్వామివారి కళ్యాణం జరిపించారు.అనంతరం పానకాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా చేపట్టారు. చినరామాలయం వద్ద జరిగిన అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులుఅడపానాగరాజు చేతుల మీదుగాప్రారంభించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో కుల మతాలకు అతీతంగా స్థానికులందరూ పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.కమిటి సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సహకరించిన కమిటీ వారు ధన్యవాదములు తెలియచేశారు.ఆయా రామాలయాల వద్ద జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో కమిటీ సభ్యులు మాధంశెట్టి రామకృష్ణ,రాంబాబు, పసుమర్తి రాము,యలమర్తి వెంకటేశ్వరరావు (పెదబాబు),బీరం రవి, నల్లూరి శ్రీనివాస్,బూబత్తుల రామారావు శ్యామకూరి రామారావు లింగారెడ్డి శ్రీనివాస్, దేవరపల్లి లక్ష్మణరావు,యుల మంచివాసు, తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవంను తిలకించారు.

# అభివృద్ధి - సంక్షేమంతో పాటు హామీల అమలకు కూటమి కృషి

### ఎమ్మెల్యే పత్స మట్ల ధర్మరాజు



**భీమడోలు,మేజర్‌న్యూస్:**కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందని ఉంగుటూరు శాసనసభ్యులు. పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఆదివారం సాయంత్రం, మరియు రాత్రి పూళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రూ.4.10 కోట్ల ఉపాధి హామీ నిధులతో పూళ్ళ లో నిర్మించిన సి.సి. రోడ్డు,ఎంఎంపురంలో నిర్మించిన సిసి రోడ్డుతో పాటు, భీమడోలు మండలం సాయంపాలెం నుంచి నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించిన తారు రోడ్డు పనులకు ప్రారంభోత్సవం చేశారు. వాటి నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వట్టి పవన కుమార్, పుప్పాల హరీష్, పూళ్ళ గ్రామపంచాయతీ సర్పంచి ఉపసర్పంచి, నోచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**యలమంచిలి, మేజర్‌న్యూస్:** శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకుని మండలంలో ఆదివారం వాడవాడలా ఘనంగా శ్రీ రామ నవమి జరిగాయి .ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రామాలయాల వద్ద పానకాలు, ఫలహారం పంచారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బెల్లం పానకాలను స్వీకరించిచారు.రామాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొంతేరు శెట్టి బలిజ రామాలయం వద్ద పెచ్చేటి కృష్ణాజీ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కర్ర జయ సరిత ,జోగాడ ఉమ మహేశ్వర రావు,మామిడి చెట్టి చిట్టి బాబు,వీరా మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ కోసం పాటుపడే పార్టీ బిజెపి





### ఒక చాయ్ వాలాను ప్రధాన మంత్రిగా, ఒక సామాన్య కార్యకర్తను కేంద్రమంత్రిగా చేసిన పార్టీ బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం,మేజర్‌న్యూస్:** అధికార వ్యామోహం లేకుండా దేశం కోసం, ధర్మం కోసం భారతదేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం, పని చేసే నాయకత్వం బిజెపి ఆస్తి అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఆదివారం భీమవరంలో బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి తన నివాసంపై బిజెపి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం బీజేపీ నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో శ్రీరామనవమి, బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొని బిజెపి జెండా ఎగరవేసి కమలం గుర్తుకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాలాభిషేకం చేశారు.అనంతరంపార్టీ ఆవిర్భావ దినోత్సవంవేడుకల్లో భాగంగా ప్రకాశం చౌక్ వద్ద,ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లో,రాయలం,చినఅమిరంలలో ఏర్పాటు చేసిన బీజేపీ జెండా స్తూపఆవిష్కరణ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ దేశంలో బలియశక్తిగా బిజెపిని తీర్చిదిద్దిన ఘనత అటల్ బిహారీ వాజ్పేయి కే దక్కుతుందన్నారు.స్వార్థంలేనిలక్షలాదిమంది స్వయంసేవకులు, కార్యకర్తల కృషి,మోడీనాయకత్వంలో వల్లేవరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చామని, అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టిన వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒక ఛాయ్ వాలాను ప్రధానిగా చేసినా,భీమవరంలో ఉండే ఒక సాధారణ కార్యకర్తను కేంద్ర మంత్రిని చేసినా అది భారతీయ జనతా పార్టీకే సాధ్యమని అన్నారు.

క్రమశిక్షణతో పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. దేశంలో శక్తివంతమైన నాయకత్వం ఉంటే ఏమి జరుగుతుందో ప్రధాని మోడీ చేసి నిరూపించారని, ఎన్ని ఆటంకాలు కల్పించినప్పటికీ ఆర్టికల్ 370 రద్దు చేయటం , వక్ఫ్ చట్ట సవరణ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, భీమవరం నియోజవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, భీమవరం తూర్పు అధ్యక్షులు అడబాల శివ, పడమర అధ్యక్షులు వబ్బిలిశెట్టి ప్రసాద్,పెద్దసంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

### ప్రభుత్వ విప్ నాయకర్, ఆర్డిఓ దాసి రాజు



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**దేశ భవిష్యత్తుకు పునాదులు విద్యార్థులు అని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆర్డీవో దాసి రాజు లు అన్నారు. ఆదివారం 13 వ వార్డు మద్దిపట్ల వారి వీధిలో ఉన్న యూరో కిడ్స్ ప్రీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నాయకర్, ఆర్డీవో రాజు లు ముఖ్య అతిథులుగా హాజరయ్య రు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి మెడల్స్ వేశారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో పాటు దేశ భవిష్యత్తుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గొప్పదన్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు, పలికిన మాటలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయిలో ఉండే విధంగా యూరో కిడ్స్ స్కూల్ యాజమాన్యం కృషి చేయాలని, భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా స్కూల్ యాజమాన్యానికి తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మరో ముఖ్య అతిథి ఆర్డీవో రాజు మాట్లాడుతూ మానసిక ఒత్తిడికి విద్యార్థులు గురి కాకుండా చదువుతో పాటు క్రీడలు ఆటలకు యూరో కిడ్స్ యాజమాన్యం ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే వారేఉపాధ్యాయులన్నారు.పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధిక సమయాన్ని పాఠశాలలో ఉపాధ్యాయులతో గడుపుతారని, ఉపాధ్యాయులు తమ పదవీ కాలంలో దాదాపు మూడు తరాల విద్యార్థులను వైద్యులు, ఇంజనీర్లతో పాటు అన్ని రంగాలలో ఉన్నతంగా తయారు చేస్తారని అన్నారు. బ్యాలం నుండే పరిశుభ్రత, క్రమశిక్షణ బోధించాలని, అప్పుడు ప్రతి పాఠశాలలో శుభ్రత, పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు ఆరోగ్యంగా, మరింత ఉత్సాహంగా విద్య నభ్యసిస్తారని తెలిపారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరు బాధ్యతగా తీసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులతో పాటు చుట్టుప్రక్కల వారికి తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నా ప్రాంతం, నా రాష్ట్రం, నా దేశం అనే బాధ్యత పిల్లలలో కల్పించాలని తెలిపారు. వేడుకలో భాగంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే నాయకర్, ఆర్డీవో రాజులకు యూరో కిడ్స్ స్కూల్ చైర్మన్ కిషోర్ కుమార్ సిర్రా, ప్రిన్సిపాల్, డైరెక్టర్స్ శైలజ, డాక్టర్ మాధురిలు శాలువాలు కప్పి పూలదండలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తోట అరుణ, కృష్ణ భగవాన్, నాయకులు గంటా కృష్ణ, బొమ్మిడి కృష్ణమూర్తి, విశ్వ ప్రతాప్ జోష్యుల, సుజిత్ గొల్ల తదితరులు ఉన్నారు.

## వాడవాడలా సీతారాముల కళ్యాణం





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలో స్థానిక 17వ వార్డు, 14వ వార్డులకు సంబంధించి నరసింహారావుపేట నందు వేంచేసియున్న సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, గొర్రెల శ్రీధర్ అధ్యక్షతన సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి. వలవల మల్లికార్జునరావు (బాబ్జి), భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ శోభారాణి రాజకీయ నాయకులు, ప్రముఖులు, పెద్దలు, మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.